# Dr. B.R.R. Govt Degree College

Jadcherla, Mahabubnagar

## Department Of Telugu

## Students' Group Project Work

## 2021 -2022

### TOPIC: Palamuru Jilla Shathaka Sahityam
### (Shathaka Sahityam Of Mahabubnagar District)

Scanned with OKEN Scanner

## Dr. B. R. R. Government Degree College, Jadcherla, Mahbub Nagar

# Department of Telugu

## Certificate

Academic year 2021 - 22 Project work prescribed for BA / BCom / B.Sc first / second / third year students -**TOPIC: Palamuru Jilla Shathaka Sahityam**

**(Shathaka Sahityam Of Mahabubnagar District)**

The advice of the supervisor completed and submitted as per instructions.

| S.No | Admission No | Name Of the Student | Group | Sign |
|---|---|---|---|---|
| 1 | 20033006441001 | A.Shireesha | MPC E/M IInd | |
| 2 | 20033006441002 | A.Vijay kumar | ,, | |
| 3 | 20033006441003 | B.Pavan | ,, | |
| 4 | 20033006441005 | B.Madhavi | ,, | Madhavi |
| 5 | 20033006441007 | B.Nandini | ,, | Nandini |
| | | | | |

This is to certify that these students have completed the above project work as a team

Supervisors (A. Yadaiah)

Head of the Department

Principal

PRINCIPAL
Dr B.R.R. Government Degree College
Jadcherla

Scanned with OKEN Scanner

**11. Name of the project: -TOPIC: Palamuru Jilla Shathaka Sahityam**

**(Shathaka Sahityam Of Mahabubnagar District)**

**No of students Participated: 5**

**Need of the Project: -**

The greatness of Palamuru district can be known and how many poets have written Shataka Sahitya, how they are written, how much they are useful to the society, and how many things are there to enhance the greatness of Palamuru district. This opens the way for the birth of more centuries.

**Project aims and objectives: -**

- Knowing about Shathaka literature
- To know about Palamuru poets
- To know the development of Palamuru Avanatha over the centuries
- To learn about Shataka style of writing
- To learn about the poets of the century and their life characteristics

**Project outcome:-**

• It was learned about the process of writing Shatakam, it was learned what Shatakam is, who were the Shatak artists in Palamuru district, and how many Shatakams were written. This made the students more interested in Shataka style of writing and also developed interest in the greatness of Palamuru district.

Scanned with OKEN Scanner

## ఉపోద్ఘాతము :—

### పాలమూరు జిల్లా – సాహిత్యం.

2) పరికల్పన (Hypothesis) :-

శతాబ్దాల క్రితం నుంచి పాలమూరు జిల్లాలో ఎందరో కవులు ఎన్నో సంస్థానాలు ఆవిర్భవించి ఉంటాయి. వాటి ద్వారా ఎంతో సాహిత్యం వెలసిల్లి ఉంటుంది. పరిశోధన చేసి ఆ సాహిత్యాన్ని వెలికితీయవలసినటువంటి అవసరం ఎంతైనా ఉంది.

3) లక్ష్యములు :-

i) పాలమూరు సాహిత్యాన్ని వెలికితీయడం ద్వారా విలువైన సాహిత్యం కనుమరుగు కాకుండా ఉంటుంది.

ii) పాలమూరు జిల్లాలో వెలసిన గద్వాల, కొల్లాపూర్, జటప్రోలు సంస్థానాలలో వర్ధిల్లిన సాహిత్యం సాహిత్యప్రియులకు తెలుస్తుంది.

iii) కపిలవాయి లింగమూర్తి వంటి కవిపండిత పరిశోధకులు ఎందరో ఉన్నారు. వారి గురించి తెలుసుకోవడం ద్వారా ఆణిముత్యాల వంటి తెలంగాణా కవులను అందరికి తెలియజేసిన వాళ్లం అవుతాం.

iv) కావ్యం, నవల, నాటకం, కథానిక, యక్షగానం వంటి ఎన్నో ప్రక్రియలను వెలికితీయవలసిన ఆవశ్యకత ఉంది.

4)

i) పాలమూరు జిల్లా శతక సాహిత్యం:-

పాలమూరు జిల్లా శతకాలు – విశ్లేషణ :

పాలమూరు జిల్లా శతకాలకు దాదాపు 500 సంవత్సరాల చరిత్ర ఉంది. ప్రస్తుతం లభిస్తున్న (400 కు పైగా) అలభ్య (100 కు పైగా).

Scanned with OKEN Scanner

శతక వివరాల ఆధారంగా ఈ జిల్లా శతకాలను ప్రధానంగా భక్తి, సామాజిక, నీతి, అనువాద, అసంపూర్ణ, కర్తృత్వం తెలియని, ప్రకీర్ణక (వివిధాంశాల) శతకాలు అని 7 విభాగాలుగా వర్గీకరించుకోవచ్చు.

**భక్తి శతకాలు :-**

శతక రచన భక్తి శతకాలతోనే శ్రీకారం చుట్టుకొన్నది. ఇష్టదైవాలపై తమ భక్తి ప్రపత్తులను చాటడం, భగవత్ లీలా విశేషాల వర్ణనం, నామసంకీర్తనం, ఆత్మనివేదన, మొదలైన అంశాలు భక్తి శతకాల్లో కన్పిస్తాయి.

ఈ జిల్లాలోని భక్తి శతకాలను శైవ, వైష్ణవ, శాక్తేయ (దేవీ), నానా దేవతా మహనీయుల పేరిట వచ్చిన శతకాలు, వివిధ భక్తి శతకాలు అని 6 భాగాలుగా విభజించుకొని విశ్లేషించుకోవచ్చు.

ఈ జిల్లా భక్తి శతకాల్లో వేంకటేశ్వరుని పై అధికంగా (35), అత్యాల్లిత స్థానాన్ని శైవ (శివ) భక్తి సంబంధ శతకాలు దాదాపు (30) సంపాదించుకున్నాయి. కాకునూరు అప్పకవి (1600-60 'అప్పకవీయం' కర్త) రచించిన శ్రీశైలేశ్వర (శ్రీనగాధీశ) శతకం.

**సామాజిక శతకాలు :-**

సమకాలీన సామాజిక స్థితిగతులకు అద్దం పట్టేటట్లుగా రచించిన శతకాలు సామాజిక శతకాల కోవలోకి వస్తాయి. సమాజం స్థితిగతులు - పరిపాలకుల పాలనా తీరు, సమాజంలో ఉన్న వివిధ భావనలు (అంటరానితనం, వివిధ వ్యసనాలు మొదలైనవి) సామాజిక శతకాల్లో స్థానం సంపాదించుకుంటాయి. సమాజ హితం కోసం శతక కవులు పడుతున్న ఆరాటానికి, నిబద్ధతకు సామాజిక శతకాలు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయి. సామాజిక జీవనానికి అత్యంత ప్రధానమైన మానవ సంబంధాలు, ప్రవర్తనా తీరు,

Scanned with OKEN Scanner

ప్రాంతీయత మొదలగు అంశాలను సామాజిక శతకాలు ప్రబోధిస్తాయి. సామాజిక అంశాలను ప్రతిబింబింపజేసే శతకాలు ఈ జిల్లాలో 40 దాకా లభ్యం అవుతున్నాయి. ముద్రితంకాక పద్యం.

నీతి శతకాలు :-

భారతీయ జీవన విధానంలో 'ధర్మం' ప్రథమ స్థానం అలంకరించుకున్నది. ధర్మస్థాపనకు, ధర్మరక్షణకు 'నీతి' ప్రధానం. మనిషిని సంస్కరించి, మనిషిగా మార్చగలిగే శక్తి 'నీతి' విలువల'కు మాత్రమే ఉంది. అందుకే శతక కవులు 'నీతి'కి పెద్ద పీట వేస్తూ ఎన్నో శతకాలను రచించారు. పాలమూరు జిల్లాలో నీతి శతకాల కోవలోకి వచ్చే శతకాలు 203 పైగా లభ్యం.

iii) కథా సాహిత్యం :-

పాలమూరు జిల్లా - కథా సాహిత్యం :

మహబూబ్‌నగర్ జిల్లా బిజినేపల్లిలో 1929 లో జన్మించిన పాకాల యశోదారెడ్డి గారు మావూరి ముచ్చట్లు (1973) ఇది తెలంగాణలోని (1920-40) నాటి తెలంగాణ జీవనం, ఎచ్చమ్మ కథలు - 1999 (ఇందులో 1950-70) లలోని (సంస్కృతి) సాంప్రదాయులు, ధర్మశాల - 2000 (1980-90) నాటి మార్పులు యశోదారెడ్డి గారు స్వేచ్ఛమైన తెలంగాణ యాసలో రచించింది. ఆమె రచించిన తొలికథ 'విచ్చిన తామరలు' గంగిరెద్దు చెప్పు కథ ఎంతో అద్భుతంగా చిత్రించబడినది. తెలంగాణ మాండలికాన్ని కథనమంతంలో సృజించింది. 'తీరని బాధ' కూడా స్త్రీలను గురించి చక్కగా కథలు రాసింది.

ఇరివెంటి కృష్ణమూర్తి చక్కని కథలు రాశారు. "రంగుల లంగయ్య